**:: ధనుర్మాసోత్సవమ్ :: శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ::**

**:: రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 28.12.2021 ::**

**:: సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ::**

**:: గానం : డా॥ కొల్లూరు వందన బృందం, అధ్యాపకురాలు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల, తి.తి.దే. ::**

**01.** పల్లవి : కలువ రేకుల సోయగముల కనుల ఓ సఖియా ।
వలచి నిన్ను శ్రీ కృష్ణుడే వడిగా పరువిడి వచ్చేననుచు ।
చెలియ బిగువును చేసితివా శీఘ్రముగా లేచిరమ్మా ॥

॥ కలువ రేకుల ॥

**02.** చరణం : ఆకసమున శుక్రుడుదయమందే గురువస్తమించే ।
ఆకలి నణచగ పక్షులు అరచుచు వెడలే ।
బకాసురుని పరిహరించి పలుగాకి రావణుని ।
ప్రకటముగ ద్రుంచిన హరిబాడుచు వచ్చితిమి ॥

॥ కలువ రేకుల ॥

**03.** చరణం : చెలులంతా లేచివచ్చి చేరిరి సంఘంబులుగా ।
మాతో స్నానం బాడక నిదురించెదవా ।
కల్లా కపటము మాని కాంతా మమ్ముగూడి ।
కలసి మెలసి ఆనందము అనుభవింప రమ్మా ॥

॥ కలువ రేకుల ॥

\- - -